మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :96 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 02-09-2024 పేజీలు :4 వెల : 2రూ

# తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సం..



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎక్కడ చూసినా.. వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. రెండు రాష్ట్రాల్లోని దాదాపు 400 గ్రామాలు నీటిలో మునిగిపోవడంతో వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విపత్తు కారణంగా ట్రాఫిక్ వ్యవస్థ కూడా పూర్తిగా స్తంభించిపోయింది. ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలతో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా, వర్షాలు, వరదల దృష్ట్యా రెండు రాష్ట్రాల్లోని పరిస్థితి గురించి ముఖ్యమంత్రుల నుంచి ప్రధాని సమాచారం తీసుకున్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

**పరిస్థితిపై ముఖ్యమంత్రుల ఫోకస్..**

బుడ్మేరు వాగు పొంగడంతో పరిస్థితి దారుణంగా తయారైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అన్నారు. వేలాది మంది ప్రజలు ఇళ్లు, పైకప్పులపై చిక్కుకుపోయారు. ప్రతి గంటకూ పరిస్థితిని గమనిస్తూనే ఉంటామని, పర్యవేక్షిస్తానని సీఎం చెప్పారు. గత ప్రభుత్వం బుడ్మేరు కాలువను నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ విపత్తు సంభవించిందని అన్నారు.

ప్రజలకు సహాయం అందిస్తాం'

ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని సీఎంలు తెలిపారు. బోట్ల ద్వారా ప్రజలకు ఆహారంతోపాటు ఇతర నిత్యావసర వస్తువులను అందజేస్తామని వారు తెలిపారు. వైద్య సహాయం అవసరమైన వారిని తరలించేందుకు పడవలను కూడా ఉపయోగిస్తామని, ప్రభుత్వం ప్రజలకు హెల్ప్‌లైన్ నంబర్లను అందిస్తోందని, మొత్తం కార్యాచరణను పర్యవేక్షిస్తానని సీఎంలు తెలిపారు. మరిన్ని బోట్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, అదనంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పిస్తామని వారు తెలిపారు.

**సాయం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ..**

అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులతో మాట్లాడి రెండు రాష్ట్రాల్లో వరద పరిస్థితిని సమీక్షించారు. వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అన్ని విధాలా సాయం చేస్తామని షా రెండు రాష్ట్రాలకు హామీ ఇచ్చారు. వరద ప్రభావిత రాష్ట్రాల సీనియర్ అధికారులతో హోం మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలను రంగంలోకి దించనున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు.

**ఇప్పటి వరకు 9 మంది మృతి..**

వర్షాభావ ప్రాంతాల నుంచి తరలించిన ప్రజల కోసం ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 100 సహాయ, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు 61 వైద్య శిబిరాల ఏర్పాట్లు కూడా చేశారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు 9 మంది చనిపోయారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నీట మునిగిన 600 మందిని రక్షించాయి.

# బీసీ కమిషన్ కొత్త టీం రెడీ..!




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో బీసీ కమిసన్ కొత్త టీం రెడీ అయ్యింది..! కసరత్తు తుది దశకు చేరుకుంది. ఇవాళో, రేపో ఫైనల్ లిస్టు రాజ్‌భవన్‌కు చేరుకోనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైనల్ లిస్టును గవర్నర్‌కు పంపినట్లు తెలుస్తోంది. గతంలో ఎన్నడూ లేనంతగా బీసీ కమిషన్‌కు పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. దీనిపై సుదీర్ఘ కసరత్తు చేసిన రేవంత్ రెడ్డి, ఫైనల్ లిస్ట్ ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

తెలంగాణలో కొత్త బీసీ కమిషన్ ఏర్పాటుపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కసరత్తు తుది దశకు చేరినట్టు సమాచారం. రెండు, మూడు రోజుల్లో కొత్త కమిషన్ చైర్మన్, మెంబర్లను అపాయింట్ చేస్తూ రాజ్ భవన్ నుంచి గెజిట్ విడుదలయ్యే చాన్స్ ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కమిషన్‌కు కొన్ని రోజుల పాటు ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలని వచ్చిన ప్రతిపాదనను సీఎం రేవంత్ రెడ్డి పక్కన పెట్టారని తెలుస్తోంది. అయితే చైర్మన్, మెంబర్లుగా ఎవరిని నియమించాలనే అంశంపై పార్టీ లీడర్లతో పాటు రిటైర్డ్ జడ్జీల పేర్లను కూడా పరిశీలించినట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీలో సీనియర్ బీసీ నేతలైన నిరంజన్, సీనియర్ పార్టీ నేత కుమారుడు, మెంబర్లుగా రిటైర్డ్ జడ్జీలు ఒకరిద్దరి పేర్లు బలంగా వినిపించాయి ఇక గతంలో బీసీ నేతలుగా పనిచేసి, ఇటీవలే ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరిన రాచాల యుగంధర్ గౌడ్ పేర్లను పరిశీలించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీసీ కమిషన్ పదవీ కాలం ఆగస్ట్ 31తో ముగిందీ. ఈలోపే కొత్త కమిషన్ ఏర్పాటు చేస్తామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. కొత్త కమిషన్‌కే బీసీ కుల గణన బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి. అయితే ఎవరిని నియమించాలనే అంశంపై ఆయన తుది కసరత్తు చేసినట్టు చర్చ జరుగుతోంది. అందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో ఇప్పటికే సంప్రదింపులు పూర్తి చేసినట్టు టాక్ ఉంది. చైర్మన్, మెంబర్లుగా అపాయింట్ చేసే వ్యక్తుల పేర్లను సిఫారసు చేస్తూ ప్రభుత్వం రాజ్ భవన్ కు ఒకట రెండు రోజుల్లో లేఖను పంపే చాన్స్ ఉంది. ఆ తర్వాత గవర్నర్ ఆమోదించి, కొత్త బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసే అవకాశముంది.

# హైడ్రా పేరిట హైడ్రామా



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబరు 1 రాష్ట్రంలో హైడ్రా పేరిట హైడ్రామా నడుస్తోందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. కూల్చివేతల పేరుతో జరుగుతున్నదంతా డ్రామా తప్ప.. సమాజహితం కోసం కాదని అన్నారు. ఈ రాష్ట్రమేదో కొత్తగా ఏర్పడినట్లు, తానే మొదటి సీఎం అన్నట్లు రేవంత్ పోజులు కొడుతున్నారని విమర్శించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడారు. పేదల కాలనీలకు హైడ్రా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక ప్రభుత్వం పోతే మరో ప్రభుత్వం వస్తుందన్న సోయి లేదా..? అని సీఎంను నిలదీశారు. పట్టాలు పొందిన పేదల ఇళ్ల కూల్చివేస్తున్నందుకుగాను.. గడచిన ఏడు దశాబ్దాలుగా పనిచేసిన ముఖ్యమంత్రులంతా తప్పు చేశారని చెంపలు వేసుకోవాలని రేవంత్‌ను డిమాండ్ చేశారు. ఏడు దశాబ్దాల్లో జరిగిన అక్రమాలు ఒక్క రోజులో ఎలా పోతాయని సీఎంను నిలదీశారు. పేదల ఇళ్లను కూలిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ప్రజలు తిరగబడితే ఏమవుతుందో బంగ్లాదేశ్, శ్రీలంకలను చూసి నేర్చుకోవాలన్నారు.

# వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు.

**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలను వర్షాలు వణికిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రోడ్లు చెరువుల్ని తలపిస్తున్నాయి. రాయపర్తి మండలం మొరిపిరాల శివారులో జాతీయ రహదారిపై చెట్టు విరిగిపోయి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. వరంగల్ జిల్లా తోపనపల్లి వద్ద ఆర్టీసీ బస్సు వరదనీటిలో చిక్కుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. వేములవాడ నుంచి మహబూబాబాద్ కు శనివారం రాత్రి బయల్దేరిన ఆర్టీసీ బస్సు వరంగల్ జిల్లా వెంకటాపురం-తోపనపల్లి మధ్య నిలిచిపోయింది. వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో 10 గంటలుగా బస్సులోనే అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగడానికి మంచినీళ్లు కూడా లేక చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి తమను సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చాలని కోరుతున్నారు.



మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తుండటంతో సూర్యుడు కనిపించకుండా పోయాడు. ఎటూచూసిన దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. ఉదయం, మధ్యాహ్నం అనే తేడా లేకుండా మొత్తం చీకటి అలుముకుంది. మరోవైపు, ముసురుతో పాటు, చలిగాలుల తీవ్రత కూడా పెరిగింది. చలిగాలి వీస్తుండటంతో ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రావడం లేదు.

# భారీ వర్షాలతో 80 రైళ్ల రద్దు..





**నమస్తే హైదరాబాద్ :** సికింద్రాబాద్, సెప్టెంబరు 1: తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలతో దక్షిణ మధ్య రైల్వే 80 రైళ్లను పూర్తిగా, 5 రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. 49 రైళ్లను ఇతర ప్రాంతాల మీదుగా మళ్లించింది. తెలంగాణ, ఏపీ మధ్య, ఇరు రాష్ట్రాల్లో తిరిగే పలు 2లో

# నేడు విద్యాసంస్థలకు సెలవు..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబరు 1 : భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలకు సోమవారం సెలవు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ఆదివారమే జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. చాలా చోట్ల ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. సోమవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలోనే విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా, జేఎన్‌టీయూ, ఓయూ పరిధిలో సోమవారం జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు.

# భారీ వర్షాలతో 80 రైళ్ల రద్దు..

రైళ్లను సోమవారం నుంచి శుక్రవారం వరకు (2 నుంచి 6వ తేదీ వరకు) రద్దు చేసింది. రైళ్ల రాకపోకలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించడానికి మరో నాలుగైదు రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. కే.సముద్రం–ఇంటెకన్నె, తాడ్లపూసపల్లి–మహబూబాబాద్ మధ్య, రాయనపాడు వద్ద రైల్వే ట్రాక్ దెబ్బతింది. పలు రైళ్లు ముందుకెళ్లడానికి వీలు లేక వివిధ స్టేషన్లలో గంటల తరబడి నిలిచిపోయాయి. బీబీనగర్–ఖాజీపేట మీదుగా వెళ్లే పలు రైళ్లను పూర్తిగా రద్దు చేయగా మరికొన్నింటిని బీబీనగర్–నల్లగొండ మీదుగా దారి మళ్లించి నడిపిస్తున్నారు. వరంగల్ మీదుగా సికింద్రాబాద్–విజయవాడ మధ్య అన్ని రైళ్లను రద్దు చేశారు. గోల్కొండ, కృష్ణ, ఇంటర్‌సిటీ, శాతవాహన, గోదావరి, చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రద్దయ్యాయి. ఆదివారం వరంగల్ మీదుగా వెళ్లాల్సిన పద్మావతి, సింహపూరి ఎక్స్‌ప్రెస్ రైళ్లను వరంగల్‌కు రాకుండా సికింద్రాబాద్ నుంచి కాచిగూడ మీదుగా దారి మళ్లించారు. న్యూఢిల్లీ నుంచి వరంగల్ మీదుగా విజయవాడ వైపు వెళ్లాల్సిన రైళ్లను వరంగల్ రాకుండా కాజీపేట మీదుగా సికింద్రాబాద్‌కు తరలించారు. సికింద్రాబాద్ నుంచి మచిలీపట్నం బయలుదేరిన మచిలీపట్నం–బీదర్ ఎక్స్‌ప్రెస్ శనివారం అర్ధరాత్రి 12.30 గంటలకు వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. అర్ధరాత్రి నుంచి వరంగల్‌లో నిలిచిపోయిన ఈ రైలును ఆదివారం ఉదయం 7.30 గంటలకు తిరిగి సికింద్రాబాద్‌కు పంపించారు. శనివారం రాత్రి నుంచి ఎలుగూరు రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన పాటలీపుత్ర–యశ్వంత్‌పూర్, చింతల్‌పల్లి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆదివారం ఉదయం సికింద్రాబాద్‌కు పంపించారు. ఈ రైళ్ల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్, గుంటూరు, విజయవాడ డివిజనల్ కార్యాలయాల్లో 24 గంటల పాటు పనిచేసేలా ఉన్నతాధికారులతో ప్రత్యేక బృందాలను నియమించారు. దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కాగా, సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (20701) 4 గంటలు ఆలస్యంగా ఉదయం 11.15 గంటలకు బయలుదేరుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

# ఏకగ్రీవంగా విహారిక కాలనీ "సి" సెక్టార్ అధ్యక్షునిగా నాయిని రవీందర్ రెడ్డి

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లోని విహారిక కాలనీ "సి" సెక్టార్ అశోషియేషన్ కార్యవర్గం గడువు పూర్తి కావడంతో ఆదివారం సలహాదారులు రామకోటి ,వీరయ్య ,నాగార్జున గర్ల సమక్షంలో కాలనీ సభ్యులు 90మంది ఏకగ్రీవంగా నాయిని రవీందర్ రెడ్డి గారిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.అనంతరం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు,ఉపాధ్యక్షులుగా బి సంధ్య ఏ రమాదేవి డి రవి నాయక్ సిహెచ్ శ్రీశైలం గౌడ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులుగా క్రిష్ణమోహన్ జె అశోక్ బి నరసింహారెడ్డి జి లక్ష్మీ నిర్వహణ కార్యదర్శులుగా ఇ రజిని పి డా,,కిరణ్ సంస్కృతి కార్యదర్శి కె సూరిబాబు గార్లను నియమించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను,కమిటీ సభ్యులను,సలహాదారులను శాలువతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.గత కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి గారిని,కార్యదర్శి రాజు కుమార్ నాయక్,కార్యవర్గ కమిటీ సభ్యులను అభినందించి,వీడ్కోలు పలుకుతూ శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# చర్చిలో టీచర్స్ కి సన్మానం చేసిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని




కాజిపేట్ ,సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్) కాజీపేట పట్టణ 62వ డివిజన్ రెహ్మాత్ నగర్ లో సిఎస్ఐ చర్చిలో టీచర్స్‌బిడే లో భాగంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జక్కుల రవీందర్ స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజలి పాల్గొని టీచర్స్ కు సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులకు ఘనంగా సన్మానం చేసిన చర్చి ఫాదర్లు మరియు చర్చి సిబ్బంది ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్, డాక్టర్ శ్రావణ్, సిరిల్ లారెన్స్, దొంగల కుమార్, ఈప్ప శ్రీకాంత్, రమేష్, బొంద్యాల్, రాజేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల వేలి కొనల్లో అద్భుతాలు దాగి ఉన్నాయి.





హనుమకొండ, (నమస్తే హైదరాబాద్): త్వరలో రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహించే డ్రాయింగ్ పోటీల్లో భాగంగా ఈ నెలలో పర్యావరణానికి మేలు చేసే మట్టి వినాయకులను తయారు చేసే పోటీ ఆదివారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లష్కర్ బజార్ హనుమకొండ లో నిర్వహించారు. సుమారు 30 మంది చిన్నారులు ఈ కార్యక్రమం లో పాల్గొని బుజ్జి వినాయకులను తయారు చేసారు. సంస్థ డైరెక్టర్ సాగంటి మంజుల మాట్లాడుతూ రసాయనాలు కలిపిన మట్టితో చేసే వినాయక విగ్రహాలు పర్యావరణానికి హానీ చేస్తాయని, ప్రకృతిలో విరివిగా లభ్యం అయ్యే నల్ల రేగడి మట్టి, బంక మట్టి తో వినాయక విగ్రహాలు చేసి ఇంట్లో పూజలు చేసుకోవాలని సూచించారు. చిన్నారుల చేతి వేలి కొనల్లో ఎన్నో అద్భుతాలు దాగున్నాయని వాటిని వెలికి తీసే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే అని తెలిపి పిల్లలనీ ప్రోత్సహించారని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హారతి, ఆర్టిస్ట్ రమేష్, బదిరుల పాఠశాల ఉపాధ్యాయుడు యాకయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు...


# పసునూరు చెరువును సందర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్



పసునూరు చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 1) రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని పసునూరు పెద్ద చెరువు నిండి అలుగు పోయడంతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్ సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూర్యాపేట జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించడంతో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, జిల్లా నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎన్ఆర్ నగర ప్రజలకు చేయూతనిచ్చిన మడికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ . పుల్యాల కిషన్



కాజిపేట్ ,సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్) హనుమకొండ జిల్లా మడికొండ ఎంఎన్ఆర్ నగర్ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సుమారు 30 ఇండ్లు నీట మునగగా స్థానిక పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి తక్షణమే జెసిబి సహాయంతో నీటిని క్లియర్ చేశారు జెసిబి అందించిన బైరిలింగం కి కాలనీ పెద్దమనిషి మోహన్ కి పోలీస్ సిబ్బందిని అక్కడ ప్రజలు పోలీస్ వారిని అభినందనలతో ముంచెత్తారు ఈ కార్యక్రమంలో మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఎస్సై దివ్య ఎస్సై రాజబాబు జయరాజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 01: తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ చెరువు నిండి గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి వరద నీరు రావడంతో గ్రామస్తులు తుంగతుర్తి పోలీసులకు సమాచారం అందించారు. ఇట్టి సమాచారంతో వెంటనే స్పందించిన సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు తమ సిబ్బందితో కలిసి గ్రామస్తుల సహకారంతో కొత్తగూడెం చెరువు అలుగును జెసిబి సహాయంతో గాతు తీసి నీటిని కిందికి పంపడం జరిగింది. కాలనీలోకి నీళ్లు వస్తున్నాయి అని సమాచారం అందించిన వెంటనే స్పందించి సకాలంలో అలుగును తీసేపిచ్చిన తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ఏడుకొండలు, తహసిల్దార్ కంట్లమయ్య సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళా



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధాకిషన్ రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ బ్రహ్మయ్య

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తహసిల్దార్ బ్రహ్మయ్య**



నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 1) మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి చెరువులు కుంటలు నిండి అలుగు పోయడంతో ప్రజలు అప్రమతంగా ఉండాలని తహసిల్దార్ బ్రహ్మయ్య అన్నారు .లక్ష్మాపురం,పసునూరు పెద్ద చెరువులు నిండి ఓవర్ ఫ్లో అవుతున్నందువలన ఆదివారం తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎస్సై ఐలయ్యతో కలిసి సందర్శించి దాన్ని క్లోజ్ చేసి అటువైపు గ్రామస్తులు రాకుండా ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది .అదేవిధంగా ఈటూరు గ్రామ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లను సందర్శించి ప్రజలకు జాగ్రత్తలు చెప్పడం జరిగింది. మండలంలోని పస్తాల పసునూరు లక్ష్మాపురం,ఈటూరు, మాచిరెడ్డిపల్లి,కొత్తపల్లి,ఫణిగిరి మామిడిపల్లి చెరువులు నిండి నిండు కుండను తలపిస్తున్నాయి.అనేక గ్రామాలలో చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. పంట పొలాలు మునిగిపోయాయి. అనేక ప్రాంతాలలో రోడ్లపై నీరు ప్రవహించడంతో వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ఓ సిహెచ్ రమేష్ ,స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ సెక్రెటరీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన లక్ష గణపతి ముల మంత్ర హెూమం



కాజీపేట, సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్ ) వరంగల్ పట్టణంలోని హనంకొండ జిల్లా కాజీపేటలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామివారి దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి కళ్యాణ మహెూత్సవాలు రెండవ రోజు పూజా కార్యక్రమం జరిగింది. ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారికి ఉదయం 6 గంటలకు గందోదక ప్రత్యేక పూజ కార్యక్రమం జరుపబడింది. అనంతరం ఆలయ వైదిక నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో కులకర్ణి మహేష్ శర్మ, మల్లికార్జున శర్మ, అనంతచార్యులు నీలకంఠాస్త్ర మూలమంత్ర సంపుతీకరణతో రుద్రహెూమాన్ని జరిపారు. తిగుళ్ల శ్రీనివాస్ శర్మ ఉత్సవాలను పురస్కరించుకొని ఐదు రోజులపాటు లక్ష గణపతి మూలమంత్ర హెూమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పరిపాలన నిర్వాహకులు సాయి కృష్ణ శర్మ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా రెండో రోజు పూజా కార్యక్రమంలో భాగంగా కైలాస గిరి శివ లోకంలో గణపతి ఉన్నట్టుగా ఆది గణపతికి అలంకారం నిర్వహించడం మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం జరపడం సహస్ర లడ్డూలతో ప్రత్యేక చేయడం చాలా విశేషమని ఇందులో దేవులపల్లి శ్రీవిద్య నాట్య బృందం పరిచే నాట్య ప్రదర్శన చేయడం స్వామివారి సేవలో ఎంతో ముఖ్యమని ఈ సేవలో పాల్గొంటే స్వామి వారి యొక్క సంపూర్ణ అనుగ్రహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనమ్మ, దుర్గంసుధీర్, తుమ్మ శ్రీనివాస్, ఐత మణిదీప్, హర్షవర్ధన్, రోహిత్, కవిత, దేవులపల్లి సదానందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వరద ముప్పు నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టండి

## -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్) భారీ వర్షాలు కురుస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరద ముంపు ముప్పు నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. ఆదివారం వరంగల్ పోతన నగర్ సమీపంలోని భద్రకాళి చెరువు కట్ట వద్ద వరద ఉధృతి ఎక్కువ కావడంతో ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉన్న ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రమాదం చోటు చేసుకోకముందే చెరువు కట్ట వద్ద ఇసుక బస్తాలతో నివారణ చర్యలు చేపట్టాలని సాగునీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. వరద ముంపు ఉన్న ప్రాంతాలను, నిండిన చెరువులు, కుంటలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్నందున వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జలమయమైన లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వరద పరిస్థితులపై ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, సాగునీటిపారుదల శాఖ డిఈ హర్షవర్ధన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే మందుల సామేల్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 1: తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మందుల సామెల్ కోరారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు బారీగా కురుస్తుండడం వలన గ్రామాలలోని చెరువులు, కుంటల లోకి భారీగా వరద నీరు చేరుకుని చెరువులు కుంటలు అలుగులు పోస్తున్నాయి కాబట్టి ప్రజలు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదని, కొన్ని గ్రామాలకి రోడ్లపై భారీగా వరద నీరు వెళ్లడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు బంద్ కావడం జరిగింది. అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాల్లో, పాతకాలపు మట్టి ఇండ్లలో నివసిస్తున్న వారు ఆ ఇండ్లల్లో ఉండొద్దని సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పెద్దబోయిన అజయ్, మధు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు కూలిన ఇండ్లు

## ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వేడుకోలు





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 01: తుఫాను ప్రభావంతో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో శిథిలావస్థలో ఉన్న మట్టి ఇండ్లు కూలిపోతున్నాయి. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామంలో పుల్లూరు శ్రీరాములు, ఇల్లు అదేవిధంగా సంటి రవి ఇల్లు కూలిపోవడం జరిగింది. పాత ఇల్లు కావడంతో ప్రమాదకరంగా ఉండడం ఆ గదిలో ప్రమాద సమయానికి ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాలు తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు.

# అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రాకూడదు-ఎస్ఐ ఏడుకొండలు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 01: తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాం భారీ వర్షాల వల్ల తుంగతుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలను అత్యవసరమైతే తప్ప బయట తిరగకూడదని ఎస్సై ఏడుకొండలు కోరారు. అధిక వర్షాల వల్ల వెలుగుపల్లి గ్రామంలోని రుద్రమ చెరువు అలుగు పోయడం వలన వెలుగుపల్లి కేశవాపురం మధ్యలో ఉన్న బంధం వాగు ఉధృతిగా ప్రవహిస్తున్నది. అలాగే సంగెం, కోడూరు గ్రామాల మధ్యలో గల కల్వర్టు వద్ద నీళ్ల రోడ్డుపైకి అధికంగా రావడం వలన ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రయాణాలు ఉన్న రెండు రోజులపాటు రాకపోకలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. కనక ఇది గమనించి ప్రజలు ఎలాంటి ప్రయాణాలు ఉన్న వాయిదా వేసుకోవాలని కోరారు.

# వర్ష బీభత్సంతో పలువురు మృతి..




తెలుగు రాష్ట్రాల్లో వర్షబీభత్సం కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణలో రెండ్రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయ్. దీంతో రెండు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు ఉగ్రరూపం దాల్చాయి. కొన్ని ప్రాంతాల్లో పోటెత్తుతున్న వరదలతో.. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో.. జనజీవనం స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు మొత్తం జలదిగ్బంధమయ్యాయి. ఎలాంటి ప్రయాణాలైనా వాయిదా వేసుకోవాలని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అయితే.. పలు చోట్ల వరదలు ప్రాణాలు తీశాయి.. తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలతో పలువురు మరణించగా.. పలువురు వరదల్లో గల్లంతయ్యారు.

**ఇల్లు కూలి తల్లి కూతుళ్లు మృతి..**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఎక్కమేడు గ్రామంలో ఇల్లు కూలి తల్లి, కూతురు ఇద్దరు మృతిచెందారు. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షంతో శనివారం రాత్రి ఇల్లు కూలింది.. నిద్రిస్తున్న సమయంలో ఇల్లు కూలడంతో తల్లి, కూతురు మృతిచెందారు.


**కారులో డెడ్ బాడీ..**

కోదాడలో పోలీసులు ఒక డెడ్‌బాడీని గుర్తించారు. కోదాడలో నిన్న రాత్రి వర్షానికి రెండు కార్లు కొట్టుకుపోయాయి. ఆ రెండుకార్లను పోలీసులు వెలికితీశారు. కారులో వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు బయటకు తీశారు.

**గల్లంతైన మహిళ మృత దేహం లభ్యం**

ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరులో నిన్న గేదెలు కాయటానికి వెళ్లి గల్లంతైన నన్నే బోయిన పద్మావతి (34) అనే మహిళ మృతిచెందింది.. ఆదివారం ఉదయం మృత దేహం లభ్యమైంది. ఆమె వరదలకు కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు.

# సినిమా



## గోవిందా గోవిందా మూవీ చైల్డ్ ఆర్టిస్టు గుర్తున్నాడా?



సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, అక్కినేని అందగాడు కింగ్ నాగార్జున కాంబినేషన్ లో వచ్చిన థ్రిల్లర్ మూవీ 'గోవిందా గోవిందా'. వైజయంతీ మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ తెరకెక్కించిన ఈ సినిమాలో దివంగత నటి శ్రీదేవి హీరోయిన్ గా నటించింది. 1994లో విడుదలైన ఈ సినిమా కమర్షియల్ గా ఫ్లాఫ్ అయినా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇందులోని కొన్ని సీన్స్, పాటలు ఎవర్ గ్రీన్ గా నిలిచిపోతాయి. ఈ సినిమాలో నాగ్, శ్రీదేవిలతో పాటు ఒక చైల్డ్ ఆర్టిస్ట్ కూడా కీలక పాత్ర పోషించాడు. అతనే అనిల్ రాజ్. అమలా పురంలో పుట్టి పెరిగిన కుర్రాడు చిన్నప్పటి నుంచే ఆట పాటల్లో రాణించాడు. కరాటేలో బ్లాక్ బెల్ట్ కూడా సాధించాడు. అలాగే లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం కూడా దక్కించుకున్నాడు. అదే సమయంలో సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కళ్లలో పడ్డాడు. గోవిందా గోవిందా సినిమాలో ఆఫర్ ఇచ్చాడు. అందులో అనిల్ రాజ్ పోషించిన పాత్రకు ప్రశంసలు కూడా వచ్చాయి. గోవిందా గోవిందా షూటింగ్ సమయంలోనే ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు అనిల్ ప్రతిభను గుర్తించారు. తన సినిమాల్లో ఛాన్సులు ఇచ్చారు. అలా అల్లరి ప్రియుడు, ముద్దుల ప్రియుడు, రాజసింహం వంటి చిత్రాల్లో యాక్ట్ చేశాడు. ముద్దుల ప్రియుడు సినిమాలో హీరో వెంకటేశ్ ను ఆటపట్టించే గ్యాంగ్ లోనూ కనిపిస్తాడు అనిల్ రాజ్. అయితే ఈ మూడు సినిమాల తర్వాత వెండితెరపై కనిపించలేదు. చదువుల దృష్ట్యా సినిమాలకు దూరంగా ఉండిపోయాడు. కాగా అనిల్ రాజ్ హైదరాబాద్‌లోని సెయింట్ మేరీస్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ ను పూర్తి చేశాడు. ఆ తర్వాత బిజినెస్ మేనేజ్ మెంట్ కోర్సును కూడా పూర్తి చేశాడు. చాలా మంది హీరోల్లాగే అతను కమ్ బ్యాక్ ఇద్దామని యాక్టింగ్ లో ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట. అయితే ఎందుకోగానీ అది సాధ్యం కాలేదు. ఇటీవల ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్ గతంలో నటించిన బాల నటులందరినీ ఒక వేదికపైకి తీసుకొచ్చింది. గోవిందా గోవిందా మూవీ నటుడు అనిల్ రాజ్ కూడా ఈ కార్యక్రానికి వచ్చాడు. అయితే ఎక్కువ సేపు మాట్లాడలేదు. కానీ అనిల్ రాజ్ ఇప్పుడు గుర్తు పట్టలేనంతగా మారిపోయాడు. చాలామంది మొదటి సారి అతనిని చూసి గుర్తుపట్టలేకపోయారు. అయితే అనిల్ రాజ్ ప్రస్తుతం ఏం చేస్తున్నాడు, ఎక్కడ ఉంటున్నాడన్న విషయాలేవీ తెలియరాలేదు.



## న్యాచురల్ పవర్‌ఫుల్ టీ.. రోజూ ఓ కప్పు తాగితే పొట్ట గుట్ట మటాష్..



ప్రస్తుతకాలంలో చాలామంది కొలెస్ట్రాల్ తోపాటు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు.. ఒబేసిటి గుండెతోపాటు పలు అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. అయితే.. నడుము, వీపు భాగంలో పెరిగే కొవ్వు శరీర ఆకృతిని పూర్తిగా పాడుచేస్తుంది.. అటువంటి పరిస్థితిలో ఈ సమస్య నుంచి విముక్తి పొందడానికి పసుపు టీ మంచి హెూం రెమెడీగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పసుపును మన దేశంలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. పసుపులోని లక్షణాలు, ఔషధ గుణాల కారణంగా దీనిని సూపర్ ఫుడ్ గా చెబుతారు. పసుపును శక్తివంతమైన సహజ యాంటీబయాటిక్ గా పేర్కొంటారు.. దీనిని ఆయుర్వేదంలో ఎక్కువగా ఉపయోగిస్తారు.. పసుపును వంట, సౌందర్య సాధనాలు, ఔషధాలలో ఉపయోగిస్తారు. అయితే ఇది నడుము కొవ్వును తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

పసుపులో అనేక పోషకాలు ఉన్నాయి..

పసుపులో పొటాషియం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, పీచు పదార్థాలు ఉన్నాయి..పసుపు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడటమే కాకుండా బరువు తగ్గడంలో కూడా చాలా ప్రభావవంతంగా ఉంటుందని డైటీషియన్లు చెబుతున్నారు. ప్రతిరోజూ ఒక కప్పు పసుపు టీ తాగితే.. ఇది మీ బరువును అద్భుతంగా తగ్గిస్తుందంటున్నారు..

పసుపు టీ ఎలా తయారు చేయాలి?

ఒక పాత్రలో కొంచెం నీరు తీసుకోండి. అందులో అల్లం.. పసుపు పొడిని కొంచెం పరిమాణంలో కలపండి. కాసేపు మరగనివ్వండి.. ఆ తర్వాత ఫిల్టర్ చేసి టీ లా తాగండి.. మీ రుచికి తగినట్లు కొంచెం నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు..పసుపు టీ ప్రయోజనాలను తెలుసుకోండి..

శరీరంలో ఏదైనా రకమైన ఇన్ఫెక్షన్ ఉంటే, దానిని తొలగించడంలో పసుపు టీ సహాయపడుతుంది.

ఈ టీ మెటబాలిక్ సిండ్రోమ్‌ను నివారిస్తుంది. ఈ సిండ్రోమ్ ఊబకాయానికి సంబంధించినదిగా పరిగణించబడుతుంది. జీవక్రియ మార్పుల వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పెరుగుతుంది.

టర్మరిక్ టీ.. కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి.

ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ బాగా జరగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉండవు.

## రెంట్ అగ్రిమెంట్ కేవలం 11 నెలలకే ఎందుకో తెల్సా..



ఓ ఇంట్లో ఎక్కువకాలం ఉంటున్న వ్యక్తి.. ఆ ఇంటి ప్రాపర్టీ ట్యాక్స్, కరెంట్ బిల్లు కడుతూ, అద్దె కడితే.. ఆ ఇల్లు తనదే అవుతుందని అంటుంటారు. అలాగే చాలామంది యజమానులు ఇంటిని రెంట్‌కి ఇచ్చేటప్పుడు పలు కీలక విషయాలను టెనెంట్‌లకు చెబుతుంటారు. చట్టం ఏం చెబుతోందన్నది పక్కన పెడితే.. కొందరు దీనిని నిజమని భావిస్తారు.. మరికొందరు నిజం కాదని కొట్టిపారేస్తారు. మరి అసలు అద్దెదారుడు ఎన్ని సంవత్సరాల పాటు ఓ ఇంట్లో అద్దె కడుతూ ఉండొచ్చు.? ఎన్ని నెలలు ఓ ఇంట్లో ఉంటే.. అతడికి ఆ ఇల్లు సొంతమవుతుంది.? అసలు చట్టం ఏం చెబుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఓ యజమానికి చెందిన ఆస్తిని.. అద్దెదారుడు తనదిగా క్లెయిమ్ చేయలేడు. అయితే ఎవరైనా కూడా 12 సంవత్సరాల పాటు ఓ ఇంటికి అద్దె కడుతూ ఉంటున్నట్లయితే.. ఆ ఆస్తిపై అతడికి హక్కు ఉంటుంది. అయితే అమ్మేందుకు వీలుపడదు. అసలింటికీ న్యాయ నిపుణులు చెబుతున్న అడ్వర్స్ పొసెషన్ అంటే ఏంటి? ఉదాహరణకు ఒక వ్యక్తి తన ఇంట్లో తన బంధువును అద్దె కడుతూ నివాసం ఉండటానికి అవకాశం ఇస్తే.. అతడు 11 సంవత్సరాలకు పైగా నివాసమున్నట్లయితే, అతడికి ఆ ఆస్తిపై హక్కు ఉన్నట్టే. అంటే ఆ వ్యక్తి ప్రతీ నెలా క్రమం తప్పకుండా అద్దె కడుతూ ఉండొచ్చన్న మాట. ఒకవేళ అతడు ఇంటి ఓనర్ ప్రమేయం లేకుండా ఆ ఇంటికి ఎలాంటి మరమ్మత్తులు, లేదా రెనోవేషన్ చేయించకపోతే ఆ వ్యక్తి అద్దె కడుతూ జీవితాంతం ఆ ఇంట్లోనే ఉండొచ్చు. దీనిని అడ్వర్స్ పొసెషన్ అని అంటారు.మరోవైపు ఒక వ్యక్తి ప్రాపర్టీ ట్యాక్స్ కడుతూ.. ఆ రసీదుపై తన పేరు కలిగి ఉంటే.. ఖచ్చితంగా ఓనర్ షిప్ హక్కులు ఆ వ్యక్తి అర్హుడు. దీనికి సేల్ డీడ్‌తో సంబంధం లేదు. కానీ 12 సంవత్సరాల పాటు ఓ వ్యక్తి ఓ ఇంట్లో ఉంటూ.. దాని ప్రాపర్టీ ట్యాక్స్, వాటర్, కరెంట్ బిల్లులు కడుతుంటే.. ఇక ఆ బిల్లులపై ఓనర్ పేరు ఉంటే.. అద్దెకు ఉంటున్న వ్యక్తికి ఆ ఇల్లు సొంతం అవ్వదు. కేవలం అద్దెదారుడిగా ఆ వ్యక్తి జీవితాంతం ఆ ఇంట్లో ఉండొచ్చు. అతన్ని ఖాళీ చేయించలేరు. కాగా, 12 సంవత్సరాల కంటే ఎక్కువగా ఒక ఇంట్లో ఉన్నవారిని అడ్వర్స్ టెనెంట్ అని అంటారు.

## మహమ్మద్ షమీ రీఎంట్రీకి ముహూర్తం ఫిక్స్..



టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ గత కొన్ని నెలలుగా క్రికెట్ మైదానానికి దూరంగా ఉన్నాడు. అతను చివరిసారిగా వన్డే ప్రపంచకప్ 2023 లో ఆడాడు. ఆ తర్వాత చీలమండ గాయానికి శస్త్ర చికిత్స చేయడంతో మైదానంలో అడుగు పెట్టలేదు. దాదాపు 9 నెలల తర్వాత ఇప్పుడు షమీ బౌలింగ్ ప్రారంభించాడు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ఆయన అభిమానులకు ఓ శుభవార్త. దేశవాళీ సీజన్ కోసం బెంగాల్ 31 మంది సభ్యుల ప్రాబబుల్స్ జాబితాలో మహ్మద్ షమీకి స్థానం దక్కింది. అంటే రంజీ టోర్నీ నుంచి మహ్మద్ షమీ మళ్లీ క్రికెట్ గ్రౌండ్ లోకి ఎంట్రీ ఇవ్వనున్నాడన్న మాట. బెంగాల్ జట్టు నుంచి మహ్మద్ షమీ తిరిగి క్రికెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. అక్టోబర్ 11న యూపీతో జరిగే రంజీ టోర్నీలో షమీ ఆడవచ్చు. ఆ తర్వాత అక్టోబరు 18న బీహార్‌తో బంగ్లాదేశ్ రెండో మ్యాచ్. ఈ మ్యాచ్ కోల్‌కతాలో జరగనుంది. రెండు మ్యాచ్‌ల్లో ఏదో ఒక మ్యాచ్‌లో షమీ ఆడే అవకాశం ఉంది.మరోవైపు, సెప్టెంబర్ నెలలో బంగ్లాదేశ్‌తో భారత జట్టు రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. సెప్టెంబర్ 19న తొలి టెస్టు మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్ నుంచి షమీ అంతర్జాతీయ క్రికెట్‌లో పునరాగమనం చేసేం అవకాశం ఉంది. అక్టోబరు 19 నుంచి న్యూజిలాండ్‌తో టీమిండియా మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. కాబట్టి బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అతనికి అవకాశం రాకపోతే, మహ్మద్ షమీ ఈ సిరీస్ నుండి పునరాగమనం చేయవచ్చు. రెండు సిరీస్‌ల్లోనూ అలా జరగకుంటే ఆస్ట్రేలియాతో జరిగే ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌పైనే దృష్టి సారిస్తుంది. ఎందుకంటే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్స్ దృష్ట్యా ఈ సిరీస్ చాలా ముఖ్యమైనది. కాగా బెంగాల్ 31 మంది ఆటగాళ్ల జాబితాలో మహ్మద్ షమీ సోదరుడు మహ్మద్ కైఫ్ పేరును కూడా చేర్చింది. దీనితో పాటు వృద్ధిమాన్ సాహా కూడా ఈ జాబితాలో ఉన్నాడు అభిమన్యు ఈశ్వరన్, అనుస్తుప్ మజుందార్, వృద్ధిమాన్ సాహా, సుదీప్ కుమార్ ఘరామి, సుదీప్ ఛటర్జీ, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), షహబాజ్ అహ్మద్, హృతిక్ ఛటర్జీ, సౌరవ్ పాల్, షువమ్ డే, అంకుర్ పాల్, అవలిన్ ఘోష్, విభావ్ కుమార్, ప్రదీప్త యమన్ కుమార్, . ఘని, మహ్మద్ షమీ, ముఖేష్ కుమార్, ఆకాష్ దీప్, సూరజ్ సింధు జైస్వాల్, మహ్మద్ కైఫ్, రవి కుమార్, రోహిత్ కుమార్, సయ్యద్ ఇర్ఫాన్ అఫ్తాబ్, యుధాజిత్ గుహా, అనంత సాహా, గీత్ పూరి, ప్రీతమ్ చక్రవర్తి, సౌమ్యదీప్ మండల్, రిషవ్ వివేక్, సుమిత్ మొహంతా.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..